


# బి ఫామ్ ఎవరికి..?

- కొన్ని వార్డుల్లో ఇద్దరికి మించి నామినేషన్లు
- అధికార పార్టీకి తప్పని రెబెల్స్ బెడద
- ఫిబ్రవరి 3తో ఉపసంహరణ గడువు
- రసవత్తరంగా మారనున్న మున్సిపల్ ఎన్నికలు

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 31 ప్రభాత వార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. శుక్రవారం తో నామినేషన్ల ప్రక్రియ ముగియగాశనివారం నామినేషన్ల పరిశీలన పూర్తయింది. అయితే ఒక్కో వార్డులో ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేయడంతో అసలు సమస్య అక్కడే వచ్చి పడింది. బీఫామ్ ఎవరికి వస్తుందో అంటూ నాయకుల్లో ఉత్కంఠ నెలకొన్నది. బిఫాం కోసం ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశారు. పార్టీలో తమకున్న పట్టును పై స్థాయి వరకు నాయకులతో ఉన్న సాన్నిహిత్యాన్ని ఆసరాగా చేసుకుని గాడ్‌ఫాదర్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. నియోజకవర్గంలో ఇటు ఎమ్మెల్యేతో పాటు సీనియర్ల అండదండలు ఆశీస్సులు తమకే ఉండాలంటూ ఒకటికి రెండుసార్లు కలిసి తమ పరిస్థితిని వివరిస్తున్నారు.



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 376 డివిజన్లు/ వార్డులు ఉండగా మొత్తం 3381 మంది అభ్యర్థులు ఇప్పటికీ నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముయ్యనున్నది. ఏవార్డులో ఎవరిని విత్ డ్రా చేయిస్తారు ఎవరిని బరిలో ఉంచుతారు అనేది ఆయా మున్సిపాలిటీలో ఉత్కంఠ నెలకొన్నది. సర్వేల్లో ఏముంది.. మహబూబ్‌నగర్ మున్సిపల్‌కార్పొరేషన్‌గా ఏర్పడ్డాక తొలిసారిగా జరుగుతున్న ఎన్నిక కావడంతో సర్వత్ర ఆసక్తికరంగా మారింది. మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తాను రెండు ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించడమే కాకుండా టిపిసిసి తోపాటు సీఎం రేవంత్‌రెడ్డిసైతం సర్వేలు నిర్వహించిన విషయాన్ని తెలిపారు. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తూ, జనాధారణ ఉన్ననేతలకు అవకాశం కల్పించాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఇటు ఎమ్మెల్యేతో పాటు అటు పార్టీ అధిష్టానం కూడా నిర్వహించిన సర్వేలో తమ పేరుఉందో లేదో, బి ఫామ్ తమకు వస్తుందో లేదో అంటూ ఉత్కంఠ నెలకొన్నది. ఇప్పటివరకుపార్టీ కార్పొరేటర్‌అభ్యర్థులనే కాదు మేయర్ అభ్యర్థిని సైతం ప్రకటించలేదు. ఈ క్రమంలో మేయర్ పీఠం పై నలుగురు అంతకుమించి ఆశావహులు ఉన్నట్లు తెలుస్తున్నది.

| జిల్లా | వార్డులు | నామినేషన్లు |
|---|---|---|
| మహబూబ్‌నగర్ | 82 | 978 |
| నారాయణపేట | 72 | 541 |
| నాగర్‌కర్నూల్ | 65 | 521 |
| గద్వాల | 77 | 525 |
| వనపర్తి | 80 | 816 |
| మొత్తం | 376 | 3381 |

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## 4న పాలమూరుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు



ఎంవిఎస్ కళాశాల వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యకర్తల సమావేశానికి హాజరు కానున్న నితిన్ నబిన్ సిన్హా
- మహబూబ్‌నగర్ ఎంపీడీకే అరుణ వెల్లడి
- మహబూబ్‌నగర్ ఎంవిఎస్ కళాశాలలో ఏర్పాటు పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 31 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 4న మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బూత్ స్థాయికార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నట్లు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఈ సమావేశం నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించిందని అందుకు పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలన్నారు. నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత తొలి సారి తెలంగాణకు రాబోతున్నారని అందులోనూ మన మహబూబ్ నగర్ పట్టణంలో జరిగే ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశానికి వారు హాజరవుతుండటం సంతోషకరమన్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల పక్రియ తెలంగాణలో కొనసాగు తుందని, 3వ తేదీ నాటికి నామినేషన్ విత్ డ్రా గడువు ముగుస్తుందన్నారు. జిల్లా కార్యకర్తల సమావేశానికి కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. ఏర్పాట్లు ప్లాన్ చేసేందుకు, సభ స్థలాన్ని పరిశీలించారు. అన్ని రకాలుగా కార్యకర్తల సమావేశానికి ఈ గ్రౌండ్ అనుకూలంగా ఉంటుందనిఎంపిక చేశామన్నారు. జాతీయ అధ్యక్షుల వారికి ఘనస్వాగతం పలుకుదామనిఎంపీ అరుణమ్మ పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాతోపాటు మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నలుమూల నుంచి పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, మండల కమిటీసభ్యులు, జిల్లా నాయకులు, బీజేపీ వివిధ మోర్చ అధ్యక్షులు –మిగతా4లో..

# మ్యాపింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి



వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు

**వనపర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్ఐఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియ నిర్వహణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో ఇంకా వేగం పెరగాలని చెప్పారు. ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి బిఎల్ఓ తో రోజుకి 30 ఎంట్రీ లు టార్గెట్గా మ్యాపింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఎస్ఆర్ 2025 లింకేజీ ప్రక్రియ, అదేవిధంగా 2002 ఓటర్లతో వారి కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ సైతం బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్ఐఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వనపర్తి లో మొత్తంగా ఇప్పటివరకు 63.22శాతం పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతిరోజు ప్రతి బిఎల్ఓ 3040 మందిని మ్యాపింగ్ చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

- మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి



అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి

**కొల్లాపూర్, జనవరి 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేసిందని అందులో భాగంగానే సంక్షేమ హాస్టల్లో కాస్మొటిక్ చార్జీలను భారీగా పెంచిందని, ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎల్లూరు గ్రామంలో 30 లక్షల రూపాయలతో అదనపుతరగతి గదులనిర్మాణనికి శంకుస్థాపన చేసి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఎల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.30 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణనికి రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకముందు మంత్రి జూపల్లికి, ఎంపీ మల్లు రవికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు స్వాగతం పలికారు. తమ పాఠశాలకు రూ.30 లక్షలు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేసారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జనవరి 31 ప్రభాతవార్త:** ప్రిసైడింగ్ అధికారులు నియమ నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫిబ్రవరి, 11న జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రిసైడింగ్ అధికారులకు శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని ఎన్నికలరోజున ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారమే జాగ్రత్తగా నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజున పోలింగ్ సిబ్బంది ఖచ్చితంగా కేటాయించిన పోలింగ్ కేంద్రంలోనే రాత్రి బస చేయాలని సూచించారు. టెండర్ ఓటు పై ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ చాలా జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు తమ వెంట ఖచ్చితంగా గుర్తింపు కార్డు తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకకార్డు ఖచ్చితంగా వెంట తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు రాజకీయ. పార్టీల గుర్తులతో జరుగుతున్నందున ఎన్నికల సిబ్బంది చాలా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలనిఆదేశించారు. శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వరరావు, మున్సిపల్ డిఈ మహమ్మద్ యూసఫ్, డీపీఓ రఘునాథ్‌రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్‌లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# స్కాలర్ షిప్‌లు వంద శాతం మంజూరు చేయాలి

**షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి**
**విద్యాశాఖ ఎంఈఓలు, షెడ్యూల్డ్ కులాల శాఖ వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష**
**పాల్గొన్న కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్**



అధికారులతో మాట్లాడుతున్న షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి31 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రీ,పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు వంద శాతం మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలనిషెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. శనివారంజిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లతో కలిసి విద్యాశాఖ ఎంఈఓలు, షెడ్యూల్డ్ కులాల శాఖ వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల రిజిస్ట్రేషన్ మంజూరు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ మంజూరుకు ఎస్‌సి వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇందులో ఎంత మంది కి రిజిస్ట్రేషన్ చేశారు. ఎంత మందికి మంజూరు చేశారు. ఎంత మంది అకౌంట్‌లలో స్కాలర్ షిప్ డబ్బులు జమ చేయడంజరిగిందితదితర విషయాలపై సమీక్షించారు. జిల్లా లో ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్ 42 శాతం, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు 62శాతం పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు మంజూరు పూర్తిచేసినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని తెలిపారు. రాష్ట్రంలో ఇతర జిల్లా లతో పోలిస్తే మహబూబ్ నగర్ జిల్లా వెనుక బడి ఉందని తెలిపారు. వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. కుల ధృవీకరణపత్రం, ఆదాయధృవీకరణ పత్రాల మంజూరు, అకౌంట్ ఆధార్ సీడింగ్ వలన స్కాలర్ షిప్ పెండింగ్ ఉన్నట్లు వివరించారు. సీసీ.కుంట మండలం లో 80 శాతం చేయడం పట్ల అభినందిస్తూ మిగతా మండలాల వసతి గృహ సంక్షేమ అధికారులు కూడా ఈ సంవత్సరం నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ లకు ఎంఈఓలు, హెడ్ మాస్టర్ లు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలుమంజూరు అవసరం ఉన్న విద్యార్థుల జాబితా అందచేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులకు వసతి గృహ సంక్షేమ అధికారులు దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చెయ్యాలని సూచించారు. దరఖాస్తుల హార్డ్ కాపీలు జిల్లా అధికారి కార్యాలయంలో వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రెన్యువల్ దరఖాస్తులు పూర్తి చేసినట్లు, ఫ్రెష్ దరఖాస్తులు కూడా త్వరగా రిజిస్ట్రేషన్, మంజూరుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారుప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ కు 2814 మంది విద్యార్థులకు 1325 మంది రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో పాఠశాలలు, కళాశాలలకు క్యాంప్ లు ఏర్పాటు చేసి కుల ,ఆదాయ, ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఆధార్ సీడింగ్‌పోస్టల్ అకౌంట్ ఓపెన్ చేయించాలని, సులభతరంగా అకౌంట్ ఆధార్ సీడింగ్ –మిగతా4లో..

# ఎన్నికల్లో సొంత ఆలోచనలను అమలు చేయకండి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి31 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సొంత ఆలోచనలను వినియోగించకుండా సమన్వయంతో, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మాత్రమే విధులు నిర్వహించి విజయవంతమైన ఎన్నికలకు తోడ్పడాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు, ఓ,పి లకు శిక్షణతరగతులను నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకం నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఎన్నికల అధికారి ప్రతి ఎన్నికల విధుల్లో నూతనంగా పాల్గొన్నట్లే, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఆ పుస్తకాన్ని తప్పని సరిగా చదవాలని, ఎన్నికల సంఘం జారీ మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ జరగాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగాఅవగాహన చేసుకుని బాధ్యతాయుతంగ విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ ఎదురయ్యే వివిధ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం పిఓల బాధ్యత అన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవకతవకలు సమస్యలు జరగకుండా చూడటం, తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం కూడా వారి విధుల్లో భాగం అని, అలాగే పోలింగ్ ముగిసిన అనంతరం ఓటింగ్ యంత్రాలను సీల్ చేయడం, అవసరమైన పత్రాలను పూర్తిచేసి భద్రంగా స్ట్రాంగ్ రూమ్కు తరలించడం వంటి కీలక బాధ్యతలను కూడా నిర్వర్తించాలన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన రెండో విడత శిక్షణ తరగతులు ఆయా మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించబడతాయని అదే రోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల అధికారులు 10వ తేదీన మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కు సమయంలోనే చేరుకొని, కేంద్రాల నుండి అన్ని ఎన్నికల సాగ్రా సామాగ్రిని సరిచూసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా 11వ తేదీ ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించి, సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ ఎలాంటిపొరపాట్లకు తావులేకుండా పోలింగ్ విధులను సక్రమంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ప్రక్రియలు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, టెండర్ చాలెంజింగ్ ఓట్లను ఎదురైతే వాటి వినియోగం తదితర అంశాలపై సుదీర్ఘంగా కలెక్టర్‌అవగాహన కల్పించారు. ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల సిబ్బందికి –మిగతా4లో..

### బస్సు నడుపుతున్న ఆర్టీసీ డ్రైవర్‌కు ఫిట్స్..

# ప్రయాణికులకు తప్పిన ప్రమాదం



ఆర్టీసీ డ్రైవర్‌కు వైద్య పరీక్షలు చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్

**చిన్న చింతకుంట, జనవరి 31 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు నడుపుతున్న డ్రైవర్‌కు అకస్మాత్తుగా మూర్ఛ రావడంతో బస్సును రోడ్డుకు ఒక వైపుకు నిలిపివేయడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే షాద్‌నగర్ డిపోకు చెందిన టీజీ06టీ 0723 నంబర్ గల బస్సు సర్వీసు ఉదయం 11:30 12 గంటల మధ్య ఆత్మకూరు నుంచి హైదరాబాద్ కు వెళ్తుండగా చిన్న చింతకుంట మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామ శివారులో గల శ్రీరామలింగేశ్వర దేవాలయం దగ్గర ఆర్టీసీ డ్రైవర్ ప్రవీణ్ కుమార్‌కు అకస్మాత్తుగా మూర్ఛ(పిట్స్)లక్షణాలు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును రోడ్డుకు కుడివైపు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ఆందోళన గురయ్యారు. ఈ మూర్ఛ వ్యాధి వల్ల డ్రైవర్ రోడ్డుకు కిందికి తీసుకువెళ్తే ప్రమాదం జరిగేదనిడ్రైవర్ వెంటనే బస్సును రోడ్డుకు ఒక ప్రక్క నిలిపి వేయడంతో తమకు పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దేవాలయం దగ్గర ఉన్న డ్రైవర్ శ్రీనివాసులు ఆర్టీసీ బస్ సర్వీసును చిన్నవడ్డేమాన్ వరకు తీసుకెళ్లి అక్కడ ఆర్ఎంపీ డాక్టర్‌తో డ్రైవర్‌కు వైద్య పరీక్షలు చేయించారు. నీరసంకారణంగా ఇలాంటిమూర్ఛ లక్షణాలు వచ్చాయని, ఎలాంటి ప్రమాదంలేదని ఆర్ఎంపి డాక్టర్‌తెలిపారు. నాకు ఫిట్స్ ఎప్పుడు రాలేదని ఇప్పుడు మొదటిసారి అని డ్రైవర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆర్టీసీ బస్సును డ్రైవర్ శ్రీనివాసులు సహకారంతో షాద్‌నగర్ డిపోకు తీసుకెళ్లారు.

# సమస్యాత్మక కేంద్రాలపై నిఘా

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లు
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ

**మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 31 ప్రభాతవార్త:** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సమయం ఇంకా ఉన్నప్పటికీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి, అక్కడ భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి వాటికి అనుగుణంగా బందోబస్తు ప్రణాళిక రూపొందించాలని, ఇప్పటినుంచే సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఎన్నికలకు ముందు నుంచే గస్తీ పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతలు భంగం కలగకుండా అవసరమైన సిబ్బంది కేటాయింపు, వాహనాల తనిఖీలు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘావంటి చర్యలను ముందుగానే అమలు చేయాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రత్యేకంగా గమనించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని –మిగతా4లో..

## ప్రభుత్వ బ్యాంకులో భద్రత



వెల్టూర్ బ్యాంకు సేవల పట్ల నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ చింతోజు వెంకటేష్

**ఉప్పునుంతల, జనవరి 31 ప్రభాతవార్త :** ప్రైవేటు బ్యాంకులు, వ్యక్తుల వద్ద బంగారు తాకట్టు పెట్టి ప్రజలు మోసపోవద్దని, ప్రభుత్వ బ్యాంకుల్లోనే ఖాతాదారులకు భద్రత ఉంటుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ( టిజిబి) వెల్టూరు బ్యాంక్ క్యాషియర్ వినయ్ బ్యాంకు ఖాతాదారులకు సూచించారు. శనివారం మండలంలోని వెల్టూరు గ్రామపంచాయతీ ఆవరణలో టిజిబి, నాబార్డ్ సౌజన్యంతో ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మనం రూరల్ ఈవెంట్ కళాజాత సభ్యులు మోతే మధు మదన్ బృందం ఆటపాటలు, మ్యాజిక్ ప్రదర్శనల ద్వారా బ్యాంకు సేవలను కళ్లకు కట్టినట్లు వివరించారు. వ్యవసాయ రుణాలు, మహిళా పొదుపు సంఘాల రుణాలు, పీఎం జీవన్ జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన, మొబైల్ బ్యాంకింగ్ వంటి పథకాల పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. ఆటోలలో తిరుగుతూ వినూత్నంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు చింతోజు వెంకటేష్, బ్యాంకు క్యాషియర్ వినయ్, కళా జాత బృందం సభ్యులు, మాజీ సర్పంచ్ జంగయ్య, విశ్రాంత ఉద్యోగి లింగమయ్యగౌడు, బ్యాంకు మిత్ర, విఓఎలు, బ్యాంకు ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ సోమన్నను కలిసిన సీపీఐ అభ్యర్థి అడ్వకేట్ రమేష్



మాజీ కౌన్సిలర్ సోమన్న తో మాట్లాడుతున్న అడ్వకేట్ రమేష్

**గద్వాల జనవరి 31, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా బరిలో దిగిన అడ్వకేట్ రమేష్ మాజీ కౌన్సిలర్ సోమన్నను కలిశారు. ఈ సందర్భంగా రమేష్ కు సోమన్నతో వున్న గత రాజకీయ అనుభవాలను గుర్తు చేస్తూ నాకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ రమేష్ పోటీలో నిలబడడం పై సంతోషం వ్యక్తం చేశారు. ముందు జాగ్రత్తలు పాటించి వుంటే మనకు అనుకూలమైన పార్టీ నుండి టిక్కెట్ దక్కేది అని అన్నారు. టిక్కెట్ ఏ పార్టీది అయినా వార్డులో నీవు ముఖ్యమని వార్డు ప్రజలు అందరూ కూడా నిన్ను ఆశీర్వదిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో సిపిఐ పార్టీ కార్యదర్శి ఆంజనేయులు, రాము, వెంకట్రాములు తదితరులు వున్నారు.

## నిరుపేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ



నిరుపేదలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిలకొండ జనవరి31, ప్రభాతవార్త:** కోయిలకొండ మండలంలోని నిరుపేద ప్రజలను ఆదుకోవడమే నా ముందున్న లక్ష్యం అని గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు పెరికివీడు రమేష్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన కనాయపల్లి గ్రామంలో గ్రామంలోని వివేకానంద యువజన సంఘం సభ్యులతో కలిసి నిరుపేద ప్రజలకు బెడ్ షీట్స్, బియ్యం, పప్పు తదితర నిత్యవసర వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు, నిరుపేద ప్రజలను ఆదుకోవడానికి గుంజు స్వచ్ఛంద సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు నోటీసు అందజేత



సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జనవరి 31 ప్రభాతవార్త :** సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈనెల జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును శనివారం దామరగిద్ద ఎంపీడీవోకు, పిఎస్సిలోని డాక్టర్‌కి, ఎంఈఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు దామరగిద్ద మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వీవోఏలు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీంసన్, కవిత, భవాని, మహాదేవమ్మ, కాశమ్మ, మమతాబాయి, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రోత్సాహకం

**దామరగిద్ద, జనవరి 31 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బీద విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చదువుకో తెలంగాణ - బాగా చదవండి" కార్యక్రమాన్ని చేపట్టినట్లు డివిజనల్ మేనేజర్ వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ శ్రేణి సాధించిన విద్యార్థికి రూ.5లక్షలు, రెండో స్థానానికి రూ. 3 లక్షలు నగదు బహుమతిగా ఇవ్వనున్నారు. అలాగే ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల టాపర్లకు రూ.1లక్ష, 612 మండల టాపర్లకు రూ. 10,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పదవతరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఈ ప్రోత్సాహకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ నారాయణపేట మేనేజర్ వెంకటేష్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ బాలరాజ్, రాజేష్, ఇంచార్జ్‌ప్రిన్సిపాల్ అమృత్ తిప్పన్న, శంభులింగం, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, శ్రీనయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్‌చదువుకో తెలంగాణ - బాగా చదవండి" పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## జంతువుల పట్ల దయ, కరుణ చూపడం ఎంత ముఖ్యం

- జంతువులను హింసించే వారిపై చట్టపరమైన చర్యలు
- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్
- జిల్లాలో ఘనంగా జంతు సంక్షేమ పక్షోత్సవాల నిర్వహణ



కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట, జనవరి 31 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో జనవరి 14 నుండి 31 వరకు ప్రతి సంవత్సరం నిర్వహించే జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు పశు సంక్షేమంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల పశువైద్య అధికారులు తమపరిధిలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు జంతు సంక్షేమంపై అవగాహన కల్పించారు. జంతువుల పట్ల దయ, కరుణ చూపడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతు సంక్షేమంపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, వాటిని జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేశారు. జనవరి 30న జిల్లా కలెక్టర్ పక్షోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించి, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ పశువుల పట్ల జాలి, కారుణ్య భావం కలిగి ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. జంతువులను హింసించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలోజిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డా. ఈశ్వర్ రెడ్డి డా. అనిరుద్ ఆచార్య పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచుతాయి

- సర్పంచ్ గీతారాణి, ఎంపీడీవో జయరాం నాయక్



మాట్లాడుతున్న ఎంపిడిఓ జయరాం నాయక్

**నవాబుపేట, జనవరి 31 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంచడానికి సీఎం కప్ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతుందనీ నవాబుపేట సర్పంచ్ గీతారాణి, మండల ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ సీఎం కప్ పోటీలు దోహదపడుతాయని పేర్కొన్నారు. శుక్రవారం నుండి శనివారం వరకు జరిగిన సీఎం కప్ టోర్నమెంట్ కంసెలక్షన్, కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలలోవిద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కింద స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ కలిగిన వారిని వెలికితీయటమే సీఎంకప్ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనం తరం మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం కప్ మెరిట్ సర్టిఫికెట్లు విద్యార్థులకు, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గీతారాణి, సీఎంకప్ స్పోర్ట్స్ కన్వీనర్ ఎంపీడీవో జయరాములు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, కామారం సర్పంచ్ వెంకటేష్ కాజల్, సర్పంచ్ సంతోష్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ శివకుమార్, శంకర్ నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల వ్యాపారికి ఆపన్న హస్తం అందించిన జెకె ట్రస్ట్



పండ్ల స్టాండ్ ప్రారంభిస్తున్న దృశ్యం

**నవాబుపేట, జనవరి 31 ప్రభాతవార్త:** మండల కేంద్రం కూడలిలో అంబేద్కర్ చౌరస్తాదర్గా ప్రాంగణంలో కనిమోని నర్సింలు కుటుంబ సభ్యులకు జెకె ట్రస్ట్ ఆపన్నహస్తం అందించింది. గత 40 సంవత్సరాలుగా కనేమోని నర్సింలు పండ్ల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతూ కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడిగా ఉంటూ ఇటీవల మరణించాడు. వారి కుమారుడు కనేమోని శేఖర్ వారసత్వ పండ్ల బండితో చౌరస్తాలో అస్తవ్యస్తంగా తోపుడు బండ్లని ఉంచి వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ ఇబ్బందిగా మారడంతో వాటిని తొలగించి వాటి స్థానంలో జేకే ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 30 వేల ఖర్చుతో పండ్ల స్టాండ్ ఏర్పాటు చేయించి శనివారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అంతకుముందు ఆప్రదేశం చెత్తచెదారం రాళ్లతో అందవికారంగా ఉండేది. కనేమోని వారి కుటుంబ సభ్యులు జెకె ట్రస్ట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నవాబుపేట గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని జెకె ట్రస్ట్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట సర్పంచ్ గీతారాణి సుధాకర్, ఉప సర్పంచ్ అజార్ ఆలి, జెకె ట్రస్ట్ డైరెక్టర్ నరసింహచారి, ట్రస్ట్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

**ఆత్మకూర్ జనవరి31, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు పట్టణంలోని ఆయా అవార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులతో పాటుగా తిరుగుబాటు అభ్యర్థుల సైతం నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రహమతుల్లా మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో గత పాలకుల నిరక్ష్యం మూలంగా పట్టణం అభివృద్ధి ఏమాత్రం కొనసాగలేదని ప్రస్తుతం రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించేందుకు తిరుగుబాటు అభ్యర్థుల సైతం తమ వంతు కృషి చేయాలని అన్నారు. పార్టీ నిర్ణయాన్ని దిక్కరించిన వారిపై రాష్ట్రమంత్రి కఠిన చర్యాలు తీసుకునేందుకు సైతం వెనుకాడ బారని ఈ విషయాన్నిదృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం మాత్రమే పనిచేయాలని హెచ్చరించారు. ప్రధానంగా పట్టణంలోని ఐదవ వార్డు ఎస్సీలకు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం ఎంపిక కోసం తర్జనభజన కొనసాగుతున్న నేపథ్యంలో పట్టణానికి చెందిన ముఖ్య నేతల సమీక్ష సమావేశం నిర్వహించడమే కాకుండా పార్టీ నిర్ణయాన్ని అందరూ విధిగా పాటించాలని లక్ష్యంతో సమావేశం ఏర్పాటు చేసినట్లుగా రహమతుల్లా తెలిపారు. ఇప్పటికే ఆత్మకూరు పట్టణానికి దాదాపు 150 కోట్లు నిధులు రాష్ట్రమంత్రి వాకిటీ శ్రీహరి కేటాయించిన నేపథ్యంలో భవిష్యత్తులోఅభివృద్ధి పరుగులు పెడుతుందని విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ తమ వంతు పార్టీ గెలుపు కోసం పని చేయాలని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తించడమే కాకుండా భవిష్యత్తులో పదవులు పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వెంకటనరసింహారావు, గాలిపంపు శ్రీనివాసులు, వీర్లదిన్నె శ్రీనివాసులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తులసి రాజుయాదవ్, పట్టణపార్టీ అధ్యక్షులునల్లగొండ శ్రీనివాసులు ,పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి



గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, జనవరి 31 ప్రభాతవార్త:** ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోరాటాన్ని రాజ్యాంగం పట్ల ఆయనకున్న గౌరవాన్ని స్థానిక టీజేఏసీ నాయకులు స్మరించుకుంటూ నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కార్మిక, కర్షక హక్కులను గళంతో చైతన్య పరిచిన ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్ అన్నని అచ్చంపేట నియోజకవర్గం తెలంగాణ జేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న దోపిడికి, అన్యాయాన్ని తెలుసుకుని తన గలంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆటపాటలతో ప్రజాఫ్రంట్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రం కావాలని, పార్లమెంటు లో బిల్లు పెట్టే వరకు పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్, ప్రజాస్వామ్య స్ఫూర్తితో భారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్(3)ద్వారా ప్రత్యేక రాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రజలంతా భారత రాజ్యాంగం స్ఫూర్తితో ప్రజా స్వామ్యతంగా అహింసా మార్గంలో పయనించి హక్కులు సాధించుకోవాలని భారతరాజ్యాంగ స్ఫూర్తిని దేశవ్యాప్తంగా విస్తరింప చేసేందుకు కంకణం కట్టుకుని భారత రాజ్యాంగ అమలు యాత్రను దేశవ్యాప్తంగా ప్రారంభించే క్రమంలో వారు అనారోగ్య కారణాల వల్ల వారుదూరమయ్యారని ఆయన అన్నారు. కార్మిక వర్గాలకు, సామాన్య ప్రజలకు, పేదలకు, బడుగు బలహీన వర్గాల వారికి తీరని లోటని, భారతదేశ ప్రజలంతా భారత రాజ్యాంగం స్ఫూర్తితో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 78 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద టీజేఏసీ వారి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్, గద్దర్ నిర్మాణ కమిటీ చెవ్వ పాండు, రాష్ట్ర జేఏసీ నేత శ్రీనివాస్, కళాకారుడు అర్జున్, మహేంద్ర నాథ్, యువజన సంఘం నాయకుడు పోలేరవికుమార్, రామ్‌రహీం ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ, మొల్గర రాములు, మల్లేష్, రవి, సయోద్దిన్, శ్రీనివాసచారి, ఉస్మాన్, ఖాజా, హరిసింగ్, సౌకత్ నీరంజన్, ముస్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరిస్తాం

- జిల్లా విద్యుత్ శాఖ అధికారి భీమా నాయక్



మాట్లాడుతున్న జిల్లా విద్యుత్ శాఖ అధికారి భీమా నాయక్

**కోయిలకొండ జనవరి31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండలో విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి భీమా నాయక్ స్పష్టం చేశారు. శనివారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కోయిలకొండలో తన సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో లో ఒల్టేజి సమస్య తలెత్తకుండా కృషి చేస్తామన్నారు. రోడ్డు పక్కనే గల ట్రాన్స్ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలో గల విద్యుత్ సమస్యలను జిల్లావిద్యుత్ శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారులో వోల్టేజీ సమస్యఉన్నచోట వెంటనే నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.. గ్రామాల్లో విద్యుత్అంతరాయం ఏర్పడకుండా లైన్మెన్ ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఏఈ సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్‌గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ డి తిరుపతయ్య గౌడ్, నాయకులు ఎం.రామస్వామి, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ ఆసిఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుకడిపల్లి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



మాజీ మంత్రిని సన్మానిస్తున్న వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు

**ఖిల్లాగణపురం జనవరి 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గట్టుకడిపల్లి అలిమేరుమంగా సహిత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుకడిపల్లి వెంకటేశ్వరస్వామి మహిమాన్విత దేవుడు అని మహిమగల క్షేత్రంగా ఇక్కడి ప్రజలు కొలుస్తారని అన్నారు. ఈ ఆలయం అభివృద్ధికోసం గతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని రాబోవు కాలంలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతరంవేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుదర్శన యాగం లో పాల్గొని పూజలు నిర్వహించారు. వేద పండితులు మాజీ మంత్రి కింత ప్రసాదాలు అందజేసిన పట్టువస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంబడి మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ రాళ్ల కృష్ణయ్య నందిమల్లఅశోక్‌సురేందర్ పలువురు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## రేపు ప్రజావాణి రద్దు

**గద్వాల జనవరి 31, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఉచిత వైద్య శిబిరం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఆర్టీఓ అధికారి కృష్ణారెడ్డి

**గద్వాల జనవరి 31, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల పట్టణంలోని ఆర్‌టీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్, ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు భవిష్య భారత్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. పవన్ రెడ్డి తెలియజేశారు. ఈ శిబిరంలో మొత్తం 164 మంది రోగులు కంటి పరీక్షలు చేయించుకున్నారనీ, శిబిరానికి హాజరైన వారికి అవసరమైన కంటి పరీక్షలు, వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్సతో పాటు ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో డా. దివ్య, కంటి వైద్య నిపుణురాలు (ఆఫ్తాల్మాలజిస్ట్) రోగులను పరిశీలించి వైద్య సేవలు అందించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జోగులాంబ గద్వాల జిల్లా డీటీఓ, డీఈఓలు ప్రారంభించేరని, ఈ శిబిరంలో వారు కూడాకంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. అలాగే, ఆర్‌టీఓ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య పరీక్షలు చేసి తగిన మందులు అందజేశారనీ తెలిపారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు

**శ్రీరంగాపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని షేర్‌పల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమలో శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఎంపీడీవో రవి నారాయణ, ఎస్ఐ హిమబిందు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. తహసిల్దార్ రాజు, ఎంపీడీవో రవి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల, రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మీఅవసరాలను ఆర్జీరూపంలో తీసుకొని వచ్చిన యెడల చట్ట పరిధిలో మీకు న్యాయం చేయగలనని తెలియజేస్తూ పౌర హక్కులపైన అవగాహన కల్పించారు. ఎస్సై హిమబిందు మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ తాసిల్దార్ రాజు, ఎంపీడీవో రవి నారాయణ, ఎస్ఐ హిమబిందు, పంచాయతీ కార్యదర్శి కార్తీక్, గ్రామ సర్పంచ్ వెంకటయ్యయాదవ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**మహబూబ్‌నగర్, జనవరి31 ప్రభాతవార్త:** నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద (నాచురల్ ఫార్మింగ్) "ప్రకృతి వ్యవసాయం" పై జిల్లాలో ఎంపిక చేసిన 20 క్లస్టర్స్ కృషి సఖిలకు జనవరి 27 మంచి 31 వరకు మొదటి విడత 5 రోజుల ముగింపు శిక్షణా కార్యక్రమం జిల్లాలో ఎఫ్‌టిసి కార్యాలయంలో నిర్వహించారు. శిక్షణలో ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, నేల ప్రాధాన్యత, పంటల మార్పిడి, రసాయన రహితఎరువులు, పురుగుతెగుళ్ళ నివారణకు కషాయాలు, సమగ్ర సుస్థిర వ్యవసాయం, దేశవాళీ విత్తనాలు గురించి వివరంగా శిక్షణా అందజేశారు. రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడడం తగ్గించి, నేల ఆరోగ్యం బాగు చేసి, వాయు, నేల, నీటి కాలుష్యం తగ్గించి తక్కువ పెట్టుబడితో నాణ్యమైనదిగుబడులు సాధించాలని ముఖ్య ఉద్దేశ్యంతో మొదటి విడత 5 రోజుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేసారు. ఈ చివరి రోజుకార్యక్రమంలో కృషి సఖిలకు ముగింపు కార్యక్రమం నిర్వహించి శిక్షణ పూర్తి అయినట్లు సర్టిఫికెట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో హైమావతి ఎడిఎ, మాధవి ఎడిఎ, ఇస్రత్ సుల్తానా, ఎఓ చంద్రశేఖర్, ఎన్జీవో ఎకో క్లబ్ చైర్మెన్, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం



భూత్పూర్ మున్సిపాలిటీ

# 96 నామినేషన్లు ఓకే

◆ 69 మంది అభ్యర్థులు 96 నామినేషన్లు దాఖలు ◆ కాంగ్రెస్-29, బీఆర్ఎస్-25, బీజేపీ-22, బీఎస్పీ-1, టీఆర్‌పి-1, స్వతంత్రులు-18

**భూత్పూర్, జనవరి 31,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పదివార్డుల పోరు ఆరంభమైంది. మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ గత నెల 28న వెలువడిన నేపథ్యంలో 28,29,30వ తేదీలలో మూడు రోజులలో మొత్తం 69 మంది అభ్యర్థులు 96నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి 29మంది, ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి 25మంది, బీజేపీ నుంచి 22మంది, 18 మంది స్వతంత్రులతో పాటు బీఎస్పీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుంచి ఒక్కొక్కటి చొప్పున మొత్తం 96నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో జనరల్ మహిళకు కేటాయించిన ఒకటోవార్డు నుంచి తొమ్మిది మంది (మాధురి ముడావత్, సభావత్ వెంకటమ్మ, మంగ, ఎస్ భాగ్యమ్మ, జయసుధ సీకూరి, దేవీ ఆర్, ఎసుజాత, అలుగు శిరీష, సభావత్ సౌజన్య), జనరల్ మహిళకు కేటాయించిన రెండోవార్డు నుంచిఏడుగురు(డెఘావత్ శాంతి, సిగురం సంధ్యారాణి(బీజేపీ), అనుప సుజాత, లిక్కి సూర్యకళ(కాంగ్రెస్), అనుప అమృత, నిమ్మల అన్నపూర్ణ, అనుప లక్ష్మీదేవి(బీఆర్ఎస్), ఎస్టీ జనరల్ కేటాయించిన మూడో వార్డు నుంచిఐదుగురు (కె ముత్తయ్య(ఇండి), పాల్త్యావత్ లాల్య (కాంగ్రెస్), పాత్లవత్‌సోమ్లనాయక్, కాట్రావత్ రాము(బీఆర్ఎస్), పాత్లావత్ తిరుపతయ్య), ఎస్సీ జనరల్‌కు కేటాయించి నాల్గొవార్డు నుంచి ఆరుగురు(వట్టెం మహేందర్, మండి మణ్యం(బీజేపీ), గడ్డంఎల్లప్ప, గడ్డం సాయిప్రసాద్(కాంగ్రెస్), గడ్డం ప్రేమ్‌కుమార్ (బీఆర్ఎస్), బజార్ నర్సింహులు), బీసీ జనరల్‌కు కేటాయించిన ఐదోవార్డు నుంచి ఏడుగురు(యురాది మహానంది(బీజేపీ), యు వెంకటేష్, మూష బాలస్వామి(బీఆర్ఎస్), కెంద్యాల పద్మ(కాంగ్రెస్), డి శంకరయ్య, కెంద్యాల రాజేష్‌కుమార్, ప్యాట వెంకటేష్), జనరల్‌కు కేటాయించిన ఆరోవార్డు నుంచి ఎనిమిది మంది(కెంద్యాల శ్రీనివాసులు(బీజేపీ), ఎల్ రామకృష్ణ, జిఎర్రన్న, కెంద్యాలమశ్చేందర్(కాంగ్రెస్), జివరలక్ష్మి, బొడ్డు నర్సింహులు, కె భాగ్యలక్ష్మి, గడ్డం రాజు), జనరల్ మహిళకు కేటాయించిన ఏడోవార్డు నుంచి ఆరుగురు(లత, తీలేటి స్వామి, ఎరుకలి రేణుక, ఎ శ్రీవాణి, పరమేశ్వరి, ఘణపురం తేజస్విని), ఇక పదివార్డులలో అత్యంత కీలకంగా భావించే జనరల్‌కు కేటాయించిన ఎనిమిదోవార్డు నుంచి ఏడుగురు(ఎండి ఫారూక్ (బీజేపీ), తైసిన్ ఫాతిమా, మహ్మద్ అజీజ్(బీఆర్ఎస్), ఖదీర్ మొహ్మద్, ముడావత్ బాలకోటి(కాంగ్రెస్), మట్టి ఆనంద్, మల్లిఖార్జున్), ఎస్టీ మహిళకు కేటాయించిన తొమ్మిదోవార్డునుంచి ఏడుగురు(పాల్త్యావత్ మోతిభీక్యానాయక్(బీజేపి), వి చంద్రకళ, సంధ్య లావుడ్య(బీఆర్ఎస్), పాత్లావత్ మణెమ్మ, సభావత్ శిరీష, మాధురి ముడావత్(కాంగ్రెస్), సునీత ఎస్), భూత్పూర్ మున్సిపాలిటీలో మరో కీలకమైన వార్డుగా భావించే బీసీ మహిళకు కేటాయించిన పదోవార్డు నుంచి ఏడుగురు(వహీదాబేగం, లిక్కి ప్రియాంక, కడప పద్మజ, సత్తూర్ చంద్రకళ (బీఆర్ఎస్), కెకృష్ణవేణి, లిక్కి సూర్యకళ(కాంగ్రెస్), దిడ్డి లక్ష్మి(బీజేపీ), బీఎస్పీ నుంచి గడ్డం రాజు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుంచి పాత్లావత్ తిరుపతయ్యలు పోటీ పడుతున్నారు. వాస్తవానికి అభ్యర్థులు 69మంది ఉన్నప్పటికి నామినేషన్లు మాత్రం 96నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల మూడో తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వాస్తవానికి మున్సిపాలిటీ ఎన్నికల బరిలో ఎంతమంది ఉన్నారన్నదీ స్పష్టంగా తెలుస్తుంది. ఎన్నికలు మరో పది రోజులే ఉండడంతో రంగంలో ఉంటామనుకుంటున్న అధికార, ప్రతిపక్ష, మిత్రపక్ష పార్టీల అభ్యర్థులు అప్పుడే ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, ఆశచూపడం వంటివి మొదలెట్టారు. పగలు లాబీయింగ్‌లు, రాత్రిళ్లు సిట్టింగులు మొదలెట్టినట్లు తెలుస్తోంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన కాయితీ వీరారెడ్డిసీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ.60 వేల చెక్కును శనివారం బాధితుడికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల కృష్ణ, ఉపసర్పంచ్ చెన్నోజు ప్రసాద్ చారి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్, కాటిక అంజయ్య, మాడుగుల నిరంజన్, లలిత మల్లయ్య, మమత, అనిల్ కుమార్, నెంట శ్రీను, గంగాపురం శ్రీను, గంగాపురం శ్రీశైలం, హరిలాల్, సుధాకర్, వెంకటేష్, కాటిక రాములు, కృష్ణయ్య, కొండల్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## 5న చలో పార్లమెంట్ విజయవంతం చేద్దాం

**బిజినేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు సర్వీస్ లోని వారికి టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు పరచి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఈనెల 5చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని నాగర్ కర్నూలు జిల్లా ఎస్టియు అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించే దిశగా కొనసాగించాలని అన్నారు. సర్వీస్ రూల్స్ హెల్త్ కార్డులు ఉద్యోగుల రావాల్సిన బకాయిలు డిఏలు పిఆర్సి వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియుజిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, రాష్ట్ర నాయకులు కే.రమేష్, మధుసూదన్ రెడ్డి, సత్యం, వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలెంలో స్వయం పరిపాలన దినోత్సవం

**బిజినేపల్లి, జనవరి31 ప్రభాతవార్త:** పాలెం శ్రీ గాయత్రి హైస్కూల్లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు విద్యాశాఖ మంత్రిగా శశాంక్, కలెక్టర్ అలకనంద, జేసీగా శద్వాలని, డీఈఓగా మోయిన్ ముజాఫరుద్దీన్ , డిప్యూటీ డీఈఓగా శ్రీకాంత్ ఎంఈఓగా అస్మిత, ప్రిన్సిపల్ గా హాసిని వైస్ ప్రిన్సిపల్‌గా ప్రవీణ్ పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాలల్లో విద్యార్థులలోనాయకత్వ లక్షణాలు, బాధ్యత, నిర్వహణా నైపుణ్యాలను పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ రఫీమహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, నృత్య ప్రదర్శనలు జరుపుకున్నారు.

## శాంతిభద్రతల సమస్యలు రానీయొద్దు

### సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి



క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన చేస్తున్న సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి

**మహబూబ్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి సూచించారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏనుగొండలో మున్సిపల్ డివిజన్ కార్యాలయం, భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లోని దయానంద విద్యా మందిరం పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ పోలింగ్ కేంద్రాల లోకేషన్‌ను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, మైక్రో ఆబ్జర్వర్ లను నియామకం చేసిపోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రం లోకేషన్ లో పోలీస్ అధికారులు శాంతి భద్రతల సమస్య లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏకలవ్య పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** మండలంలోని గుండాలలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో సీబీఎస్సీకి అనుబంధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ అయిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో దరఖాస్తు చేయదలచిన వారు షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెంది ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు, అభ్యర్థులు 31 మార్చి 2013 నుంచి 31 మార్చి 2016 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని, వారి తల్లితండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో 2లక్షలుగా, గ్రామీణ ప్రాంతాలలో 1.5 లక్షలకు మించకూడదని దరఖాస్తుల చివరి తేది ఫిబ్రవరి 20, 2026 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు. 6వ తరగతిలో మొత్తం 60సీట్లు ఉంటాయి. వీటిలో 30 సీట్లు బాలురకు, 30 సీట్లు బాలికలకు కేటాయించబడ్డాయని తెలియజేశారు. ఇందులో ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులకు 90 సీట్లు కేటాయించబడతాయన్నారు.

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 31 ప్రభాతవార్త:** దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వెల్దండ మండలం గుండాల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కవిత, ఈవో ప్రసాద్‌ల సమక్షంలో శనివారం నూతన కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. చైర్మన్‌గా మల్లెపల్లి సందీప్ రెడ్డి, సభ్యులు అరుణ్ నాయక్, మిరియాల పద్మ, అంజయ్య, మల్లేష్ ముదిరాజ్, లింగమయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఈవోప్రసాద్ నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్వత్ రెడ్డి, అర్చకులు కృష్ణయ్య శర్మ, శివకుమార్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మ తదితరులు ఉన్నారు.

## అంటరానితనాన్ని నిర్మూలించాలి

**మాగనూర్, జనవరి 31 ప్రభాతవార్త:** రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆర్ఐ బాలరాజ్ అన్నారు. శనివారం మాగనూర్ మండలంలోని అడవి సత్యారం గ్రామ పంచాయతీ భవనంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఎక్కడైనా పౌర హక్కులకు భంగం వాటిలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి కుల వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసి మెలిసి జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనందమ్మ, జిపిఓ శంకర్, హెడ్ కానిస్టేబుల్ అర్జున్, కానిస్టేబుల్ నర్సిములు, గ్రామస్తులు జయానంద్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామికి ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ జేష్ట దేవి సమేత శనీశ్వర స్వామికి శనివారం శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనీశ్వర స్వామికి ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి వేదమంత్రోచ్చారణ మధ్య స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శనీశ్వర స్వామివారిని భక్తి పూర్వకంగా పూజించిన భక్తులకు దోషాలను పోగొట్టి మానవులకు కోరుకున్న కోరికలను తీర్చి శుభ ఫలితాలను అందిస్తారని ఆన్నారు. ముఖ్యంగా జన్మరిత్యా గోచార రీత్యా అష్టమ శని అర్ధాష్టమ శని ఏలినాటి శని దోషాలు నివారణ జరుగుతాయని అన్నారు. జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. మాసం అదేవిధంగా పుష్యమి నక్షత్రం ఉన్న రోజు, అమావాస్య రోజు స్వామివారిని కోలవడం ఇంకా విశేష ఫలితం ప్రాప్తి ఇస్తుందన్నారు. స్వామివారినీ ఇష్టమైన నువ్వుల నూనె, నువ్వులు బెల్లము, జమ్మి ఆకు, నల్లని వస్త్రాలు, నీలిరంగు జిల్లేడు పూలతో పూజించడంతో, దానం చేయడంతో స్వామివారి అనుగ్రహం ప్రాప్తిస్తుందని అన్నారు. గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చన పూజలు భక్తులచే నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.


శనైశ్చరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## పారదర్శకంగా జి రాంజీ పనులను చేపట్టాలి

- పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవు
- డిఆర్‌డిఓ నరసింహులు

**చిన్నచింతకుంట, జనవరి 31 ప్రభాతవార్త :** వికసిత్ భారత్ జి రామ్‌జి పనులను పారదర్శకంగా చెప్పటాలని డిఆర్డిఓ నరసింహులు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 15వ విడత సామాజిక ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు నిర్వహించిన పనులపై సామాజిక బృందాలు ఆయా గ్రామాలలో కూలీలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేపట్టారని ఆయన తెలిపారు. నిబంధనలు మేరకు కూలీల మస్టర్‌లో కొట్టివేతలు ఉండరాదని సూచించారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో ఇబ్బందుల వల్ల జరిమానాలు విధించడం జరిగిందన్నారు. గ్రామాలలో ప్రతి కూలికి జిరాంజీ కింద పనులు కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఏటా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న మస్టర్ల నమోదులో తప్పులు దొర్లడం పై అసహనాన్ని వ్యక్తం చేశారు. పనులు చేసిన కూలీల డబ్బులనుఅవకతవకలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్ఎం ఎంఎస్ యాప్‌లో తప్పులు దొరలడంపై ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.29వేల 595లను జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. మరోమారు పొరపాట్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సామాజిక ప్రజా వేదికలో డిప్యూటీ డిఆర్డిఓ ముసాయిదా బేగం, డిఇఓ ప్రేమలత, ఎస్ఆర్పి రాఘవులు, ఎంపీడీవోలు లక్ష్మి నరసింహులు, సుధాకర్ రెడ్డి, ఏపీవో నవీన్ కుమార్, పిఆర్ఏ ఈ శివకుమార్ పాల్గొన్నారు.


సామాజిక తనిఖీలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- మక్తల్ సీఐ రామ్ లాల్

**మక్తల్ టౌన్, జనవరి31 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ముఖ్య లక్ష్యంతో మక్తల్ పోలీసులు, హైవేఅథారిటీ, రోడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా గురయ్యే బ్లాక్ స్పాట్స్ బస్టాండ్ ఏరియా, నల్లజానమ్మ టెంపుల్ రోడ్డు, దండు రోడ్, చందాపూర్, కన్యకా పరమేశ్వరి టెంపుల్ రోడ్డు తదితర ప్రదేశాలను పరిశీలించి ప్రమాదాలకు కారణమవుతున్న వాటిని గుర్తించి త్వరలో ఓవర్ స్పీడ్ వాహనాల నియంత్రణకు చర్యలుతీసుకునే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ వివరాలను జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే హైవే అథారిటీ 167 అధికారులు, రోడ్ సేఫ్టీ అధికారులు, సైన్ బోర్డ్స్, రంబుల్ టిప్స్, స్పీడ్ బ్రేకర్లు, ఐమాక్స్ లైట్లు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రాక్రాసింగ్ లైన్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారిస్తామని తెలిపారు. అలాగే పట్టణ కేంద్రంలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, ముఖ్యంగా హోటళ్ల ముందు, వివిధ బ్యాంకుల ముందు, షాపుల సమీపంలో రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్లరోడ్డు ప్రమాదాల పెరుగుతున్నట్లు, అందుకు ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించి, వాహనాల పార్కింగ్ రోడ్లపై జరగకుండా, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే జరిగేలా చూడాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగాఅమలు చేయడం జరుగుతుందని సిఐ స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ పరిశీలనలో మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, 167 హైవే అథారిటీ అధికారులు, రోడ్ సేఫ్టీ ఈఈ వెంకటరమణ, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## స్లోకా పాఠశాలలో సైన్స్‌ఫేర్


జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫేర్‌ను ప్రారంభిస్తున్న జడ్చర్ల మున్సిపల్ ఛైర్మన్ కోనేటి పుష్పలత

**జడ్చర్ల, జనవరి 31 ప్రభాతవార్త:** స్థానిక స్లోకా పాఠశాలలో సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జడ్చర్ల మున్సిపల్ ఛైర్మన్ కోనేటి పుష్పలత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సైన్స్ ఫేర్‌లో విద్యార్థులుతయారు చేసిన 784కుపైగా ప్రయోగాలను ప్రదర్శించి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆశ్చర్యానికి గురిచేశారు. ఎన్నో థీమ్స్ ఉన్నా కొత్త ప్రయోగాలు ఎన్నో వస్తున్నా వినూత్న ఆలోచనలు ఈ సైన్స్‌ఫేర్‌లో చోటు చేసుకున్నాయి. ఈ సైన్స్‌ఫేర్‌ను సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, అధికారులను విద్యార్థు లను ప్రశంసించారు. విద్యార్థులు ప్రదర్శించినవాటిలో స్పేస్ ప్రోగ్రాం, పప్పెట్‌షో, వింటర్‌సెషన్, ఎవల్యూషన్ మ్యాన్ తదితర ప్రదర్శనలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు అకాడమిక్ మానిట రింగ్ ఆఫీసర్ దుంకుడుశ్రీనివాస్, సిఎంఓ స్నోహాకర్‌రెడ్డి, జిల్లా డిఎస్ఓషంషేర్ ప్రయోగాలన్నింటిని ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించారు. పాఠశాల సిబ్బందిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


చిన్నారులు తయారు చేసిన వాటిని ప్రదర్శిస్తున్న దృశ్యం


విద్యార్థుల ప్రయోగాలను తిలకిస్తున్న నాయకులు

## చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఉప్పునుంతల, జనవరి31 ప్రభాతవార్త :** ఎస్‌టియు ఆల్ ఇండియా జాక్టో పిలుపు మేరకు ఈనెల 5న జరుగుచలో పార్లమెంట్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఎస్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్‌రావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వెల్టూరు ఉన్నత పాఠశాలలో ఉప్పునుంతల మండలంలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో చలో పార్లమెంటు కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టుగా మారినటువంటి టెట్ పరీక్ష రెండు సంవత్సరాలలోపు ఉత్తీర్ణులు కావాలని నిబంధన విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. పార్లమెంటులో బడ్జెట్ సమావేశంలో టెట్ నిబంధనలను సవరణ చేసి సీనియర్ ఉపాధ్యాయులకు అనగా 23ఆగస్టు 2010 సంవత్సరంలోపు నియామకమైన వారికి మినయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 5న జరుగనున్న చలో పార్లమెంటు కార్యక్రమంలో వేలాదిగా ఉపాధ్యాయులు పాల్గొని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు తో పాటు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పోకల సతీష్, సంఘ ప్రతినిధులు వెంకటయ్య, విష్ణు, శేఖర్, శ్రీనివాసులు, రమేష్, నీల శ్రీధర్, తాహెర్ పాషా, కట్ట మల్లారెడ్డి పాల్గొన్నారు.


వెల్టూర్ హైస్కూల్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

## ధన్వాడలో రేపు బీఆర్ఎస్ నిరసన

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం. వెంకట్‌రెడ్డి

**ధన్వాడ, జనవరి 31 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలో రేపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం. వెంకట్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో విఫలమవుతూ, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా దోపిడీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై ట్యాపింగ్ పేరిట ఉద్దేశపూర్వకంగా, రాజకీయ కక్షతో కట్టుకథలు సృష్టించి సిట్ విచారణ పేరుతోనోటీసులుఇవ్వడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శాంతియుత ఆందోళనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలోపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మునిరంగస్వామి టెంకాయల వేలం నేడు

**భూత్పూర్, జనవరి 31,ప్రభాతవార్త:** ఫిబ్రవరి ఆరో తేది నుంచి పదమూడో తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే భూత్పూర్ మునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో టెంకాయలు, లడ్డు, తైబజార్‌లకు గాను ఆదివారం ఫిబ్రవరి ఒకటవ తేదీన వేలం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యుడు, సాంస్కృతి కార్యక్రమాల ఇంచార్జీ బోరింగ్ నర్సింహులు తెలిపారు. వేలం పాట ఆదివారం ఉదయం 11గంటలకు దేవాలయ ఆవరణలో టెండర్లు నిర్వహిస్తున్నట్లుపేర్కొన్నారు. టెండర్లలో పాల్గొనదలిచినవారు టెంకాయలకు రు.10వేలు, లడ్డు, తైబజార్‌లకురు.5వేలు ధరావతు (డిపాజిట్) చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మాయలు గల్గిన మునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 6న ఉత్సవ మూర్తుల ఊరేగింపుఆలయ ప్రవేశం, ఫిబ్రవరి ఏడున రథోత్సవం(తేరు), ఫిబ్రవరి ఎనిమిదిన శకటోత్సవాలు(ఎద్దుల బండ్ల ప్రదర్శన), ఫిబ్రవరి తొమ్మిదిన స్వామి కల్యాణోత్సవం, ఫిబ్రవరి పదిన పుట్టసేవ, ప్రత్యేక పూజలు, ఆరాధనోత్సవాలు, ఫిబ్రవరి పదకొండున ప్రత్యేక పూజలు, తైలల కార్యక్రమాలు, ఫిబ్రవరి 12న ప్రత్యేక కార్యక్రమాలు, ఫిబ్రవరి 13న అపవృత సేవ, జాతర ముగింపు ఉంటుందనిబోరింగ్ నర్సింహులు తెలిపారు .నేడు (ఆదివారం) నిర్వహించే మునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) కోసంనిర్వహించే వేలంలో పాల్గొనే ఆసక్తి కల్గిన వ్యక్తులు ఆదివారం ఉదయం పదిన్నర గంటల వరకు మునిరంగస్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకోవాలని బోరింగ్ నర్సింహులు కోరారు.

## మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

**కెటిదొడ్డి జనవరి 31, ప్రభాతవార్త:** మండల పరిదిలోని నందిన్నె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందిన్నె గ్రామ మైదానంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు తేదీ 03.02.2026 రోజు ఉదయం9 గంటల నుండి అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, విభాగంలో క్రీడా పోటీలు నిర్వహించబడును. ఆసక్తి ఉన్నమండల పరిదిలోని ఆయా గ్రామాల యువతీ, యువకులు పోటీలలో పాల్గొనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రమణారావు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**భూత్పూర్, జనవరి 31, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామానికి చెందిన సింగిరెడ్డి గోవిందరెడ్డికి సీఎం సహాయ నిధి(సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి మంజూరైన రు.42వేల విలువ చేసే చెక్కును ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు ఆదివారం సింగిరెడ్డి గోవిందరెడ్డికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆనంద్‌రెడ్డితో పాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతయ్య, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హరియా నాయక్, కోట్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**గండీడ్ జనవరి 31, ప్రభాతవార్త :** రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గండీడ్ సర్పంచ్ భగవంతురెడ్డి అన్నారు. గండీడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తుల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భగవంతురెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పుర పోరుకు బస్తీ ప్రచారం

● ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరుచుకుందాం ● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణం 4వ వార్డులో శనివారం మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శరవందకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. వార్డులోని వీధుల గుండా పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలర్‌గా శరవందను గెలిపించాలని కోరుతూ ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పార్టీ నాయకులు పరశురాములు, చంద్రశేఖర్ రెడ్డి, లక్కాకుల సతీష్, ఎస్ఎల్ఎన్ రమేష్, బ్రహ్మంచారి, పాకనాటి కృష్ణయ్య, ఎల్ఐసి కృష్ణ, బొంబాయి మన్నెంకొండ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పుర ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**ఎర్రగట్టు ఆంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరుచుకుందాం :** వనపర్తి మండలం కాశీంనగర్ శివారులోని ఎర్రగట్టు పై వెలసిన ఆంజనేయ స్వామి ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం త్రయోదశి రోజున గుట్టపైన గల ఈ ఆంజనేయ స్వామి వారికి గ్రామస్తులు నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. గుట్ట పైకి వెళ్లేందుకు దారి ప్రమాద భరితంగా ఉందని రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన వచ్చే ఏడాది నాటికి గుట్ట పైకి రహదారి నిర్మాణం చేపట్టడమే కాకుండా ఆయన ఆలయ అభివృద్ధి ఎల్లవేళల కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వనపర్తిమాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జడ్పీటిసి గొల్ల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాక్య ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మూడురోజుల్లో 89 నామినేషన్లు

### స్క్రూటినీ అనంతరం 71 చెల్లుబాటు



**మద్దూరు, జనవరి31 ప్రభాత వార్త:** మద్దూరు మున్సిపాలిటీలో నిర్వహించ నున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. ఈ కాలంలో మొత్తం 89 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. నామి నేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తయ్యాక అందులో 71 నామినేషన్లు చెల్లు బాటు అయ్యాయని, అదే సంఖ్యలో 71 మంది అభ్యర్థులు ఎన్నికలబరిలో నిలిచినట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. పార్టీల వారీగా చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి: బీజేపీ – 15, సీపీఐ (ఎం) – 1, కాంగ్రెస్ – 20, బీఆర్ఎస్ – 27, స్వతంత్ర అభ్యర్థులు – 8. మొత్తంగా 71 నామినేషన్లు చెల్లుబాటు కావడంతో మద్దూరు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ మరింత ఆసక్తికరంగా మారిందని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

## దారి తప్పి జనావాసాల్లోకి కృష్ణ జింక



**బిజినేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** అడవిలో ఉండాల్సిన జింక దారి తప్పి జనావాసాల్లోకి వచ్చిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. అంబేద్కర్ కాలనీలో ఊర కుక్కలు తరమడంతో జింక గ్రామపంచాయతీ కార్మికుడు నివాసం ఉంటున్న మొల్గర చెన్నయ్య ఇంటి వద్ద పరుగులు తీస్తూ కనిపించింది. గుర్తించిన చెన్నయ్య కుక్కలను తరిమి, జింకను రక్షించాడు. విషయాన్ని గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిరారాములు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సర్పంచ్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ వాచ్ చంద్రయ్య జనావాసాల్లోకి వచ్చిన జింకను తీసుకెళ్లి గంగారం బీట్ పరిధిలోని అడవిలో శిక్షణ ఆఫీసర్ చంటి సూచన మేరకు అడవిలో వదిలేసినట్లు వివరించారు. అడవి జీవి ప్రాణాన్ని కాపాడి, బాధ్యతాయుతంగా అధికారులకు అప్పగించిన మొల్గర చెన్నయ్యను గ్రామస్తులు, ఫారెస్ట్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## కన్నుల పండువగా కళ్యాణోత్సవం

**జడ్చర్ల, జనవరి 31 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలసందర్భంగా వెంకటేశ్వర దేవాలయం వెంకటేశ్వరుని కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింలు, వైస్ చైర్మన్ రామ్మోహన్ నిహారిక, కౌన్సిలర్స్ జ్యోతికృష్ణారెడ్డి, ఉమాదేవి, ఉమాశంకర్‌గౌడ్, గోనెల రాధాకృష్ణ, ప్రముఖులు, రాజకీయ నాయకులు, టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని కాపాడితే మనల్ని కాపాడుతుంది

### శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకుడు డా. ఆదిత్య పరాశ్రీ స్వామి




మాట్లాడుతున్న శ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకుడు డా. ఆదిత్య పరాశ్రీ స్వామి

**జడ్చర్ల, జనవరి31 ప్రభాతవార్త:** ధర్మాన్ని కాపాడితే అది మనల్ని ఎప్పుడూ కాపాడుతుందని శ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకుడు డా. ఆదిత్య పరాశ్రీ స్వామి చెప్పారు. బాదేపల్లి పట్టణంలో చంద్ర చంద్ర గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయత మిత్రమండలి ఆధ్వర్యంలోభక్తి ప్రవచనాలు స్వామి శ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకుడు డా. ఆదిత్య పరాశ్రీ స్వామి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి భక్తి భావన ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక అంశాలతో పాటు దాన ధర్మాలు సమాజానికి తమవంతు సేవా కార్యక్రమాలు పాల్గొనాలని కోరారు. మన సనాతనధర్మాన్ని, హిందూ ధర్మాన్నికుటుంబ వ్యవస్థను కాపాడుకుంటూ మనం ధర్మాన్ని రక్షిస్తే మన ధర్మాన్ని ధర్మం కాపాడుతుంది. ప్రతి పనిలో ధర్మంతో పనిచేస్తే మనంధర్మాన్ని రక్షించగలుగుతాం, సమాజంలో అందము భక్తి భావన ఎంపొందించుకోవాలి దైవచింతన పెంచుతుంది అన్నారు. కార్యక్రమంలో సంగీతనాటకఅకాడమీ మాజీచైర్మన్ బి.శివకుమార్, అచ్చంపేట మాజీఎమ్మెల్యేగువ్వలబాలరాజ్, వేణుగోపాల్, పాండయ్య పాల్గొన్నారు.

## 4న పాలమూరుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని మీడియా ద్వారా కోరుతున్నాను. వారి మార్గదర్శనంలో తెలంగాణ బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేద్దామని కోరారు. పార్టీ బలోపేతం కోసంబీజేపీ జాతీయ అధ్యక్షులు కార్యకర్తలను ఉద్దేశించి సందేశం ఇవ్వనున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థిని గెలిపించుకునే విధంగా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకుని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ ఎంపీగా నన్ను గెలిపించారు. భవిష్యత్‌లోమహబూబ్‌నగర్ జిల్లానుంచి ఎమ్మెల్యే లుగా గెలిపించుకునేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలని కోరారు. తెలం గాణ బీజేపీపెద్దఎత్తునపుంజుకుంటుందని, యువత బీజేపీవైపు చూస్తుందన్నారు. ఒక యువనాయకుడు, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సిన్హా పార్టీ శ్రేణుల్లో ఈ సమావేశం ద్వారా స్పూర్తినింపనున్నారు. ఎంపితో పాటు సభా ప్రాంగణాన్ని పరిశీలించిన వారిలోజిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులుపాండు రంగారెడ్డి, పోతుల రాజేందర్ రెడ్డి, సంపత్‌కుమార్, యాదయ్య, నవీన్‌కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## వివేక్-నేతాజీ ప్రతిభా పరీక్షలు విజయవంతం

**దామరగిద్ద, జనవరి31 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివేక్-నేతాజీ ప్రతిభా పరీక్షలు మూడవ, ఐదవ, ఏడవ తరగతుల విద్యార్థులకు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులుఅందజేశారు. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ఇలాంటి పరీక్షలువిద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తాయని అన్నారు. ఉపాధ్యాయులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి

**కొల్లాపూర్, జనవరి31 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం, ఇచ్చిన హామీల అమలు నెరవేర్చడానికి ఫిబ్రవరి 12 నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కొల్లాపూర్ మండలంలో సివిల్ సప్లై గోదాం దగ్గర గోదాం అధికారి గోదావరి రమణకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. శివ వర్మ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె నోటీస్ 20 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ.. 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని, జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై ఫిబ్రవరి 12న జరగమన్న ఒక్కరోజు దేశవ్యాప్తసార్వత్రిక సమ్మెలోపౌరసరఫరాల సంస్థలోని హమాలీ కార్మికులం దరూ పాల్గొనుటకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరుగుతుందనీ ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12న ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ నాయకులు కురుమయ్య, గోపాల్, సురేష్, బురాన్ రామకృష్ణ, లక్ష్మణ్, వెంకటేష్ రాజు, ఆవాజ్ జిల్లా కన్వీనర్ సలీం, నాయకులు వెంకటేష్, శంకర్, రాము, బాలు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

**మద్దూరు, జనవరి 31 ప్రభాతవార్త:** మద్దూర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అనే అంశంతో రెండు పార్టీల నాయకులు విడివిడిగా విలేకర్ల సమావేశాలు నిర్వహిస్తూ పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిములు మాట్లాడుతూ 6వ వార్డులో బీజేపీ తరఫున పోటీ చేస్తున్న బస్వేం లక్ష్మమ్మ తమకు రక్తసంబంధం ఉన్న బంధువేనని, అందుకే కుటుంబ పరంగా పోటీ చేయవద్దని మాట్లాడలేదు. లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదుదీనిని కులం, మతం పేరుతో వక్రీకరించడం సరికాదన్నారు. బీజేపీ నాయకులు కుల రాజకీయాలను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. రక్తసంబంధం ఉన్న వ్యక్తులతోమాట్లాడినంత మాత్రాన దానిని రాజకీయ దాడిగా చూపించడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య, హనుమంతు, రామచందర్, గోవిందు, విజయ్, యాసీన్, రఘు, నాగులు పాల్గొన్నారు. **బీజేపీ పార్టీ నాయకులు:** బీజేపీ నాయకులు వెంకటయ్య మాట్లాడుతూ, మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో బీజేపీ తరఫున బస్వేం లక్ష్మమ్మ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ముదిరాజ్ వర్గానికి చెందిన ఆమెను అధికార పార్టీ నాయకులు నామినేషన్ వేయవద్దంటూ బెదిరించారని ఆరోపించారు. ఆరు హామీలను అమలు చేయడంలో విఫలమైన అధికార పార్టీ అభ్యర్థులను భయపెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని హెచ్చరించారు. ముదిరాజ్‌వర్గానికి చెందిన ప్రతి ఒక్కరికీ తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రాజుగౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## "చేసింది మేమే.. చేసేది మేమే"

### బీఆర్ఎస్ బీ-ఫారం అందజేతలో ఎస్ఆర్‌రెడ్డి



బి ఫారం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి

**నారాయణ పేట, జనవరి 31 ప్రభాతవార్త :** నారాయణపేట 70 ఏళ్లుగా వెనుకబడిన నారాయణపేట నియోజకవర్గాన్ని గత 10 ఏళ్లుగా అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీనే, ఇక ముందూ అభివృద్ధి చేసేది కూడా బీఆర్ఎస్ పార్టీనే" అని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి అన్నారు నారాయణపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థులకు పార్టీ బీఫారంలను ఎన్నికల పార్టీ ఇంచార్జి, జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డితో కలిసి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమం నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిన్నపిల్లల ఆసుపత్రి ముందు నిర్వహించారు. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 24 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే తిరిగి చిన్నపిల్లల ఆసుపత్రిని ఏర్పాటు చేయించే బాధ్యత తనదేనని ఎస్ఆర్ రెడ్డి తెలిపారు. తన హయాంలోనే జిల్లా ఆసుపత్రి ఏర్పాటు చేయించామని, అయితే జిల్లా ఆసుపత్రి పేరుతో నారాయణపేటలో ఉన్న చిన్నపిల్లల ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులను తరలించడం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని అన్నారు. ఆసుపత్రి తరలింపుతో ప్రజలకు నష్టం జరుగుతుందని పేర్కొంటూ, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే తిరిగి ఆసుపత్రి ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నారాయణపేట జిల్లాను రద్దు చేసే ప్రయత్నాలు జరిగితే ప్రజలతో కలిసి పోరాటంచేస్తామని హెచ్చరించారు. గత రెండు సంవత్సరాల్లో పట్టణంలో అభివృద్ధి పనులు కనిపించలేదని, కాంగ్రెస్ హామీలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చెన్నారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సంపత్ కుమార్



**అలంపూర్ జనవరి 31, ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మునిసిపాలిటీ నుంచి 20 మంది బి ఆర్ఎస్ నాయకులు, బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ ఎండీ ఇంతియాజ్ అలీ, తెలుగు సంఘం మండల అధ్యక్షుడు తెలుగు మద్దిలేటి, చిన్న ముక్తర్, ప్రేమ్ దాస్, జయన్న, స్వాతి రజనీ, జమ్మన్న, మరియు మైనార్టీ సభ్యులు, అబ్బాస్ అలీ, ఖాసిమీయ, తదితరులుఈరోజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ, అలంపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున వెలిసి చైర్మన్ పదవి దక్కించుకోవాలని కోరారు. అలంపూర్ పట్టణ కేంద్రంలో ప్రజలు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలలోకి తీసుకు వెళుతున్నాడని అన్నారు. అలంపూర్‌లోని పది మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా కార్యకర్తలు ముందుకు వెళ్లాలని తెలిపారు.

## మెడికల్ విద్యార్థుల ఇంటింటి ఆరోగ్య సర్వే

**బిజినేపల్లి, జనవరి31 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల 2023 బ్యాచ్ మెడికల్ విద్యార్థులు వెలుగొండలో శనివారం నాడు ఇంటింటా ఆరోగ్య సర్వే శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. రమాదేవి ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొ॥ డా. ఉమారాణి, డా. అరుంధతి మెడికో విద్యార్థులచే క్షేత్ర పర్యటన చేశారు. ప్రతి మెడికో విద్యార్థి క్షేత్రస్థాయిలోనీ ప్రజల ఆరోగ్య స్థితిలోనూ సర్వేలో నమోదు చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ పారామెడికల్ అధికారి పి. సుకుమార్ రెడ్డి, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్కర్ బాలమ్మ ప్రత్యేకంగా కుష్టి వ్యాధి పై లక్షణాలు నివారణ తీసుకోవాల్సిన చికిత్సలపై అవగాహన విద్యార్థులకు కల్పించారు. ప్రతి ఒక్కరుఆరోగ్యంగాఉన్నప్పుడే కుటుంబం వ్యవస్థ మెరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల విద్యార్థులు, అసిస్టెంట్ ప్రొ॥ డా. భావన, డా. అర్చన, డా. శ్రీకాంత్, డా. రోహిత్, నాగయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న మెడికల్ కళాశాల విద్యార్థులు

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**రాజాపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం కోసం తన ఎమ్మెల్యే పదవికి తొలి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగాతిరుమలాపూర్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కోసం ప్యాడ్స్, పెన్నులు, స్కేలు స్టేషనరీలను తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ రాజపూర్ మండలం అధ్యక్షులు బంగారి సంతోష వెంకటేష్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవకులు, బడుగు బలహీన వర్గాలఆశజ్యోతి నిరుపేదల గుండె చప్పుడు నిరంతర శ్రామికులు ప్రతిక్షణం ప్రజల కోసం పరితపించే నాయకులు డాక్టర్ సి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్స్ కోసం ప్యాడ్లు, పెన్నులు, స్కెలు, స్టేషనరీ డొనేట్ చేయడం అదృష్టంగా భావిస్తానని గ్రామ సర్పంచ్ పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి సంతోష వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వార్డ్ సభ్యులు గుడ్ల శ్రీశైలం, చుక్క రాజు, నాయకులు, పెరుమాళ్ళ వెంకటేష్, కిషోర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చుక్క మల్లేష్, పెరుమాళ్ళ నరసింహ, ఎల్లయ్య స్వామి, శివకుమార్, మునిందర్, ఉపధ్యాయులు, రాములు, చెన్నయ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు ఎంచుకుని రాణించాలి : మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



హోటల్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**రాజాపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** యువత తమకు నచ్చిన మార్గాన్ని ఎంచుకొని ఉపాధి అవకాశాలు పొందాలని, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహబూబ్ హోటల్‌ను ఆయన ప్రారంభించారు. హోటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీల నాయకులు, కార్యకర్తలు, పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

● బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్

**రాజాపూర్, జనవరి 31 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 3న జడ్చర్లలో నిర్వహించే మాజీ మంత్రి వర్యులు చర్ల కోల లక్ష్మా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల శ్రీశైలంయాదవ్ పేర్కొన్నారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలోఆయన మాట్లాడుతూ రాజాపూర్ మండల పరిధిలోనిఅన్ని గ్రామాలబిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలనిఆయన పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్‌రంగాగార్డెన్లోనిర్వహించే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజావాణి రద్దు

### నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, జనవరి 31 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో నిర్వహించనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తైన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించే విషయాన్ని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని కోరారు. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్, ఎంసీఆర్, హెచ్ఆర్‌డీ, శిక్షణ కేంద్రంనుంచి వచ్చిన అధికారుల బృందంతో శనివారం జిల్లా కలెక్టర్ భేటీ అయ్యారు. 8వ ఫౌండేషన్ కోర్సులో భాగంగా ఈ నెల నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన విలేజ్ విజిట్ కార్యక్రమంలో భాగంగాఅధికారులు జిల్లాలో పర్యటించారు. వారంరోజుల పాటు నాలుగు బృందాలుగా ఏర్పడి నాగిరెడ్డి పల్లి, మద్దూరు, సింగారం, నారాయణ పేట మండలం మరికల్, ఉట్కూర్, దామరగిద్ద మండల కేంద్రాలు, నారాయణపేట మున్సిపాలిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలఅమలుపైసామాజిక, ఆర్థికఅభివృద్ధిపథకాల సర్వే నిర్వహించారు.

## ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 31 ప్రభాతవార్త :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## కలెక్టర్‌కు సర్పంచుల వినతి

**గద్వాల జనవరి 31, ప్రభాతవార్త:** గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్ నందు పలు గ్రామ సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పరిస్థితి, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై సర్పంచ్‌ల నుంచి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు తెలిపిన సమస్యలను విని, సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, రోడ్లు, నీటి సరఫరా, పంచాయతీ పనులు మరియు పర్యావరణ పరిరక్షణ వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేట డిపో నుంచి ప్రత్యేక బస్సులు

**నారాయణ పేట, జనవరి31 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణం, పరిసర గ్రామాలకు నేటినుండే మన్నెంకొండ జాతర సందర్భంగా భక్తుల రాకపోకలకు సౌకర్యార్థం నారాయణపేట నుండి మన్నెంకొండ వరకు ప్రత్యేక బస్సులు నడపబడుతాయని ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు ఈ ప్రత్యేక రవాణా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ లావణ్య తెలిపారు.

## సమస్యాత్మక కేంద్రాలపై నిఘా

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా ఎస్పీ అధికారులకు తెలిపారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్‌లు వంద శాతం మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి అవుతుందని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు 696 దరఖాస్తులు కళాశాల స్థాయిలో పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. 648 విద్యార్థుల దరఖాస్తులు ఆదార్ సీడింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలల, కళాశాలల ను వసతి గృహ సంక్షేమ అధికారులకు టార్గెట్ కేటాయించాలని, బాధ్యత పెరుగుతుందని అన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు ప్రగతిఆధారంగా వార్షిక ఇంక్రిమెంట్ లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్ ఉందని వంద శాతం సాధించాలని సూచించారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లు, విద్యార్థులు సంఖ్య, సమస్యలు, బడ్జెట్ పై చర్చించారు. కాస్మోటిక్ చార్జీలు మార్చి వరకు బడ్జెట్ విడుదల చేస్తామని తెలిపారు. విద్యార్థిని విద్యారులకు చదువుతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. నూతన హాస్టల్ భవనాలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. హాస్టలలో స్పోర్ట్స్, ఫుడ్, మెస్, సర్వింగ్, లైబ్రరీ ఇతర, కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశం లో సాంఘిక సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డిఓ నవీన్ షెడ్యూల్డ్ కులాలఅభివృద్ధి అధికారిని సునీత, డిఈఓ ప్రవీణ్ కుమార్, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సుదర్శన్ ఉన్నారు.

## ఎన్నికల్లో సొంత ఆలోచనలను అమలు చేయకండి

(మొదటి పేజీ తరువాయి)

ఎదురైన సమస్యలు మున్సిపల్ ఎన్నికల్లో పునరావృత్తం కాకుండా అన్ని మంచి వసతులు కల్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా సమర్థవంతంగా నిర్వర్తించిన ఎన్నికల పిఒలు ఓపిఒ లను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అదేస్పూర్తితో రానున్నమున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వర్తించి విజయవంతం చేయాలని కోరారుఎన్నికల అధికారులకు మాస్టర్ ట్రైనర్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయ్ సింహ తదితరులు పాల్గొన్నారు.

## 37 ఏళ్ల సేవలు అభినందనీయం : ఎస్పీ

**నారాయణపేట, జనవరి 31 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై-2గా విధులు నిర్వహిస్తున్న టి.ఆంజనేయులు పదవీ విరమణ చేసిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. వినీత్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనివార్య ప్రక్రియ అని పేర్కొన్నారు. పీసీ స్థాయి నుంచి ఎస్సై హోదా వరకు 37 సంవత్సరాల పాటు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన టి.ఆంజనేయులు సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరంకుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. పోలీస్‌శాఖ నుంచి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. పదవీ విరమణఏవైనా ఇబ్బందులుఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతేనేరుగాతనను సంప్రదించవచ్చని భరోసాఇచ్చారు టి.ఆంజనేయులు 1987 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, పీసీ, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సై, ఎస్సై హోదాల్లో పదోన్న తులు పొంది, మొత్తం 8 పోలీస్ స్టేషన్లలో 37 సంవత్సరాల పాటు సేవలందించి, కోస్గి పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందారు. ఆయనకు భార్య సుభద్ర, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీనల్లపులింగయ్య, సీఐసైదులు, ఆర్ఐ నరసింహ, ఎస్ఐలునరేష్, సునీత, కార్యాలయ సూపరింటెండెంట్ శంకర్‌లాల్ ఉన్నారు.